



మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

గిట్టుబాటు ధర కరువు

- పొలాల్లోనే ఉల్లి పంట నిల్వలు - పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి - దేవనకొండ

ఆరుగాలం శ్రమకోర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, పంటల దిగుబడుల కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పొలాల్లోనే పంటను నిల్వ ఉంచుతున్నారు.

దేవనకొండ మండలంలో ఈ ఏడాది రబీ సీజన్ కింద రైతులు 450 ఎకరాల్లో ఉల్లి పంటను సాగు చేశారు. పంట దున్నకాలు, విత్తనాలు, ఉల్లి నాటు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, కూలిలు వంటి ఖర్చులతో కలిపి ఎకరాకు రూ.లక్ష దాకా పెట్టుబడి పెట్టారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ఉల్లి పంటకు ఎగుమతి నిషేధం విధించడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మండలంలోని పి.కోటకొండ, తెర్నేకల్, పుల్లాపురం, బేతపల్లి, బండపల్లి, దేవనకొండ, కె.వెంకటాపురం, బుర్రకుంట, పల్లెదొడ్డి గ్రామంలో ఉల్లి పంటను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ఉల్లి పంట ధర రోజురోజుకు దిగజారిపోవడంతో దిగుబడులను పొలాల్లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పంటకు గిట్టుబాటు ధర లేక నష్టాలు చవి చూడాల్సిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. రైతులు ఉల్లి పంటను కర్నూలు, హైదరాబాద్, తాడేపల్లిగూడెం వంటి మార్కెట్లకు అమ్మకానికి తీసుకెళ్తారు. 100 కిలోల ఉల్లి మార్కెట్లో కేవలం రూ.500 నుంచి రూ.1000 వరకు పలుకుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ధరల స్థిరీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. రైతు ప్రభుత్వాలని గొప్పలు చెప్పుకోవడం, ప్రకటనలకే పరిమితమయ్యాయని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.



పొలాల్లో నిల్వ ఉన్న ఉల్లి పంట

పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు

- ఉప్పర కేశవ, రైతు, తెర్నేకల్



ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. నేను 1.50 ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేశాను. నూజివీడు విత్తనాలు నకిలీ కావడంతో పంట దిగుబడి పూర్తిగా దెబ్బతినింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి.

కనీస మద్దతు ధర కల్పించాలి

- వీరశేఖర్, వ్యకాస జిల్లా అధ్యక్షులు



ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి. రైతుల పట్ల బాధ్యతారహితంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించేలా గోడౌన్ వంటివి ఏర్పాటు చేయాలి. గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలి.

సామాజిక రక్షణ చట్టం అవసరం

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రజక వృత్తిదారులపై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం కర్నూలు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన రజకవృత్తిదారుల సంఘం (ఐలమ్మభవనం)జిల్లా కార్యాలయాన్ని ఎం. భాస్కరయ్య ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వీరనారి చిట్యాల ఐలమ్మ నిర్వహించిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఈ రాష్ట్రంలో రజక వత్తిదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రజకవృత్తిదారుల సంఘం కార్యాలయం దోహదపడుతుందన్నారు. భవన నిర్మాణలో భాగస్వామ్యములైన రజక వృత్తిదారులకు, కర్నూలు జిల్లా నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో బిసి సబ్ ప్లాన్ నిధులను వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని, రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ రజకులను ఓటు బ్యాంక్ రాజకీయాలకు వినియోగించుకుంటూ, ఎన్నికల అనంతరం వారి సంక్షేమం, అభివద్ధి గురించి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ ఫలితాలు రజకుల అభివృద్ధి-సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడలేదన్నారు. దీనికి కారణం నేటి వరకు పాలించిన పాలక,ప్రతిపక్ష పార్టీలు అనుసరించిన విధానాలేనని అన్నారు. రాష్ట్రంలో నేటికీ సామాజిక సేవా వృత్తిగా ఉన్న రజక వృత్తిదారులపై , అపార్టుమెంట్ వాచ్‌మెన్- కమ్-ఇస్త్రీదారులపై దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులు అగ్రవర్ణ పెత్తందారులు బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వాటి నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రజక వృత్తిదారుల అభివృద్ధి- సంక్షేమానికి బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణ సదుపాయాలను సబ్సిడీగా మంజూరు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి సామాజిక వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలలో ధోబీ కాంట్రాక్టులను రజకేతరులకు కేటాయించడం వలన రజక వృత్తిదారులు వారి వద్ద కూలీలుగా మారి శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న దోబీ కాంట్రాక్టర్ల నిర్వహణకు రజకులకు సాంకేతిక నైపుణ్య శిక్షణ నిచ్చి ఆ కాంట్రాక్టులను రజకులచే రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల లోని ధోబీ పోస్టులను వెంటనే అర్హులైన రజకులతో భర్తీ చేపట్టాలని కోరారు. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్, ఐలు జిల్లా కార్యదర్శి లక్ష్మన్న, కర్నూలు జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు జి. రామకృష్ణ మాట్లాడుతూ రజక వత్తిదారులకు ఎల్లప్పుడూ సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతుందని చెప్పారు. అందుకే రజక వత్తిదారులందరూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష పార్టీల నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఓటు ద్వారా బిజెపితో జతకట్టిన టిడిపి, వైసిపి,జనసేన పార్టీలను ఓడించాలన్నారు. ముక్కన్న, హనుమంతు, శ్రీనివాసులు ,జయమ్మ, వెంకటేశ్వర్లు తదితర వృత్తిదారుల సంఘం నాయకులు ప్రసంగించారు. రజక వృత్తిదారులు విరివిగా పాల్గొన్నారు.



తుగ్గలిలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ముగిసిన పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి- తుగ్గలి

మండల పరిధిలోని తుగ్గలి, జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నోవి హైస్కూల్లో గత ఏడు రోజులు నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు బుధవారం ముగిశాయి. మొత్తం 4758 గాను 4593 విద్యార్థులు పరీక్ష రాశారు. 165 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాకపోవడంతో తుగ్గల మండలంలో 96శాతం పరీక్షలు రాశారు. తుగ్గలి మండలంలోని రామలింగయ్య పల్లె, ఎద్దుల దొడ్డికెజిబివి, నోవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాశారని మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు గౌడ్ విలేకరులకు తెలిపారు.

ఈనెల 18 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 489 పాఠశాలలకు చెందిన 31,070 మంది విద్యార్థులు, 6020 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల నిర్వహణకు 162 పరీక్షా కేంద్రాలను గుర్తించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

దేశభక్తి ముసుగులో

దేశాన్నే అమ్మేస్తున్న బిజెపి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బిజెపి ప్రభుత్వం దేశానికి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పరిశ్రమలను నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని , దేశభక్తి ముసుగులో దేశాన్ని అమ్మేస్తున్నదని సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదాని అంబానీలకు గుజరాత్ రాష్ట్రంలో ఏ రకంగా అయితే దోచి పెట్టారో అలాగే మన దేశ సంపదలను కూడా ఈ ఇద్దరితో పాటు బడా పారిశ్రామిక పెద్దలకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. కర్నూలు నగరంలోని ఒకటవ జోన్ పార్టీ సభ్యుల సర్వసభ్య సమావేశానికి మహబూబ్‌బాషా అధ్యక్షత వహించారు. కె.ప్రభాకర్‌రెడ్డ మాట్లాడుతూ దేశంలో ఎటువంటి పారిశ్రామిక అభివృద్ధి చేపట్టకపోయినా పదేళ్లలో దేశాన్ని వెనక్కి నడిపిన బిజెపి కుయుక్తులను, కుతంత్రాలను ఎప్పటికప్పుడు సిపిఎం ఎండగడుతూ వస్తోందన్నారు. ప్రజలను సమీకరించి ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయని వివరించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని , 100 రోజుల ధరలు తగ్గిస్తామని, నిత్యవసర వస్తు ధరలను ఆకాశాన్ని అంటే విధంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ తదితర ధరలను విపరీతంగా పెంచేసి పేద మధ్యతరతి ప్రజల పైన మోయలేని భారాలు బిజెపి వేస్తోందన్నారు. కులం , మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఆ హోలీ మంటలో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా, ఇచ్చిన మాట ఏది కూడా నిలబెట్టుకోలేని నరేంద్ర మోడీకి సిగ్గులేకుండా ఆంధ్రప్రదేశ్లో ఉండే అధికార ప్రతిపక్ష వైసిపి, టిడిపి, జనసేనలు నరేంద్ర మోడీకి సాష్టాంగ ప్రణామములు చేస్తున్నాయన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నరేంద్ర మోడీ పాదాల దగ్గర తాకట్టు పెట్టాలన్న దుర్మార్గమైన ఆలోచనను ఈరోజు ఈ మూడు పార్టీలు కంకణం పట్టుకున్నాయన్నారు. ఇంకిత జ్ఞానం లేని మూడు పార్టీలకు రాబోయే ఎన్నికలలో రాజకీయంగా సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. సామావేశంలో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఉలిందకొండ చెరువు నుంచి

మట్టి తరలింపు ఆపాలి

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలోని చెరువులోమట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని వెంటనే అరికట్టాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఉలిందకొండ గ్రామ రైతులకు కాకుండా బయటి గ్రామాలకు చెందిన వారికి అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్నారని ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డిశేఖర్‌రెడ్డికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి.రామకృష్ణ, కల్లూరు మండలం సిపిఎం కార్య దర్శి మధు మాట్లాడుతూ ఈ సమస్య పై డిఇ జిలానిబాష ఎఇ నాగరాజులకు ఫిర్యాదు చేశామని, అధికార పార్టీ నాయకుల అండదండలతో స్థానిక రైతులకు అందవలసిన మట్టితో వ్యాపారం చేస్తున్నారన్నారు. ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి స్పందిస్తూ స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా మట్టి తరలింపును అరికట్టకపోతే ఆందోళనలు చేపడుతామని రామకృష్ణ, మధు హెచ్చరించారు. రైతులు రాజు, సూరి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ, నాయకులు, రైతులు

ఆదోని అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ పార్థసారథి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా ఆదోని అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి ఒబిసి మోర్చా జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథిని అధిష్టానం ఎన్నిక చేసింది. బుధవారం అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి అభ్యర్థుల పేర్లు ప్రకటన చేశారు. ఆదోని అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి మీనాక్షి నాయుడు పోటీలో ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా బిజెపికి ఇచ్చారు. అసెంబ్లీ స్థానం కేటాయించడం పై పార్థసారథి అభిమానులు, సంబరాలు చేశారు.

సిఎం బసచేసే స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- తుగ్గలి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా 29న మండల కేంద్రమైన తుగ్గలి సమీపంలో రాత్రి బస చేస్తారని, ఆ స్థలాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, జిట్టానగేష్ యాదవ్, జడ్‌పిటిసి పులికొండ నాయక్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. 29న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు పర్యటన ముగించుకొని ఆదోని, ఆస్పరి, పత్తికొండ, రాతన మీదుగా తుగ్గలికి చేరుకొని అక్కడ రాత్రి బస చేసి, ఉదయం ముఖ్య నాయకులతో మాట్లాడుతారు. బస్సు యాత్ర గిరిగెట్ల, జొన్నగిరి, ఎర్రగుడి మీదుగా గుత్తికి చేరుతుందని వైసిపి నాయకులు తెలిపారు.

నాటకరంగం భావితరాల వారసత్వం

నంది అవార్డుగ్రహీత మహమ్మద్ మియా

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ : నాటకరంగం భావితరాలకు వారసత్వ సంపద కావాలని, నాటకరంగానికి పునరుజ్జీవనం కలిగించాల్సింది ప్రభుత్వాలేనని నంది అవార్డుగ్రహీత మహమ్మద్‌మియా అన్నారు. కర్నూలు లలితకళాసమితిలో బుధవారం రాత్రి ప్రపంచనాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తితో మాట్లాడారు. ఆధునిక సమాజం ఆవిర్భవించినప్పటికీ నాటకాలకు ఆదరణ తగ్గలేదని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ నాటకాలు ఉత్సవాలకు, జాతర్లలలో వేస్తున్నారన్నారు. షార్ట్ ఫిలింలు రాజ్యమేలుతున్న ప్రస్తుతకాలంలోనూ నాటకాలకు యువతీయువకులు ఆకర్షితులౌతున్నారన్నారు. వయసు పైబడిన నాటకరంగ కళాకారులందరికీ ప్రభుత్వం పెన్షన్‌తో సరిపెట్టకుండా ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని, ఇళ్లులేని కళాకారులకు స్థలమూ, సొంత ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. నాటకమంటే పౌరాణిక, సాంఘీక, ఇతిహాస కథల సమాహారమని అందులోని ఆధ్యాత్మికకోణాల్లోని సామాజికస్పృహ, నైతికత దాగివుంటుందన్నారు. ఇప్పటివరకు తనజీవితంలో మూడుదశాబ్దాల నాటకప్రయాణమని ప్రేక్షకుల ఆదరాభిమానాలే కారణమన్నారు.

ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు

- స్వీప్ కార్యక్రమాలతో అవగాహన
- జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నామని, స్వీప్ కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై మీడియా ప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుండి ఎంసిసి అమలు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ టీమ్, ఫ్లయింగ్స్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్విలియన్స్ టీం, వీడియో వీవింగ్ టీం, ఎలక్షన్ ఎస్పెండిచర్ మేనేజ్మెంట్ మానిటరింగ్ టీమ్ లు యాక్టివేట్ అయ్యాయన్నారు. స్టాటిక్ సర్విలియన్స్ టీమ్ మాత్రం నోటిఫికేషన్ వచ్చిన తర్వాత యాక్టివేట్ అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే సివిజిల్ యాప్ ద్వారా ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన జిల్లాలలో కర్నూలు 4వ స్థానంలో ఉందన్నారు. సి విజిల్ లో 251 ఫిర్యాదులు రాగా ,ఇందులో ఎంసిసి ఉల్లంఘన ఫిర్యాదులు 89 ఉన్నాయన్నారు. వీటిలో సహేతుకమైన ఫిర్యాదులు 61 ఉన్నాయని, వీటన్నిటి పైన యాక్షన్ తీసుకుంటామన్నారు. సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే ప్రజల ఐడెంటిటీ సీక్రెట్‌గా ఉంచడం జరుగుతుంన్నారు. ప్రజలు ఎవరికి భయపడకుండా ఎక్కడైనా ఎంసిసి ఉల్లంఘనలు జరిగినట్లయితే ధైర్యంగా సివిజిల్‌యాప్ లో ఫిర్యాదులు చేయాలన్నారు. ఎంసిసి ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొన్న 21 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. మార్చి 16 నుండి 26 వరకు సీజ్ చేసిన వస్తువులలో కూడా రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 13 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. సి సి కెమెరాలను ఏర్పాటు చేసి లైవ్ ఫీడ్‌ను కూడా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. డిసెంబర్ 27 నుండి ఇప్పటివరకు రూ.2.2 కోట్ల విలువైన 76, 686 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని, రూ.3 కోట్ల విలువ చేసే 4.2 కిలోల బంగారం, 60 కిలోల వెండి సీజ్ చేశామని, రూ.రెండున్నర కోట్ల నగదును సీజ్ చేశామన్నారు. గత మూడు నెలల నుండి ఇప్పటివరకు మొత్తం రూ.7.5 కోట్ల సీజ్ చేశామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో ఫార్మ్ 7కు సంబంధించి పెట్టుకున్న దరఖాస్తులను మార్చి 16న నోటిఫికేషన్ వచ్చిన సమయం నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 10 రోజులలో డిస్పోస్ చేయాల్సి ఉందని, మార్చి 26 నాటికి పెండింగ్‌లో దరఖాస్తులను డిస్పోస్ చేశామన్నారు. ఇప్పటినుండి ఫార్మ్ 7 దరఖాస్తులను తీసుకోవడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల పబ్లిసిటీ మెటీరియల్ వాహనాల ద్వారా ట్రాన్స్‌పోర్టేషన్ చేయుటకు, రాష్ట్రం మొత్తం తిరిగే వాహనాల అనుమతి, ఇంటర్ డిస్ట్రిక్టులో తిరిగే వాహనాలకు అనుమతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో ఇస్తారన్నారు. జిల్లాలో తిరిగే వాహన అనుమతి, హెలికాప్టర్, హెలిప్యాడ్ అనుమతి, జిల్లా మొత్తం తిరిగే వీడియో వ్యాన్ అనుమతి, జిల్లాలో ఎయిర్ బెలూన్‌ల ఏర్పాటుకు జిల్లా ఎన్నికల అధికారి ఇవ్వవలసి ఉంటుందన్నారు. నియోజక వర్గ స్థాయిలో తిరిగే వాహనాలు, ర్యాలీలు తదితర వాటికి సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారులు అనుమతులు ఇస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకోవాలా? వద్దా ? అనే స్పష్టత రెండు రోజులలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రానున్న దన్నారు. అప్పటివరకు ఇంటింటి ప్రచా రానికి అనుమతులు తీసుకోవాల్సిందే నని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 33 వివిధ రకాల సర్వీస్‌లు పోస్టల్ బ్యాలెట్ కొరకు నోటిఫై చేశా మన్నారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సమా ధానం చెప్పారు. అంతకు ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.





మద్దికేరలో ప్రదర్శన చేస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు

ఐసిడిఎస్ సిబ్బంది ప్రదర్శన

ప్రజాశక్తి-మద్దికేర : ఆడపిల్లలు చదువు ఇంటికి వెలుగని ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రి అన్నారు. బుధవారం మద్దికేరలో భేటీ బచావో, బేటి పడావో పేరుతో ఐసిడిఎస్ సిబ్బంది, కస్తూర్బాయ్ ప్రిన్సిపల్ ర్యాలీ నిర్వహించారు. సిడిపిఒ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లల చదువుల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. భ్రూణ హత్యలను అరికట్టాలని, లింగ వివక్షతను నిర్మూలించాలని, అసమానతలు రూపుమాపాలని, బాల్య వివాహాలను నిర్మించాలని అన్నారు. ఆడపిల్లను యుక్త వయసు వచ్చేవరకు కచ్చితంగా చదివించాలన్నారు. అలా కాకుండా పెళ్లి చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నుంచి రోజు విడిచి రోజునీటి సరఫరా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ఏప్రెల్ నుంచి కర్నూలు నగర ప్రజలకు రోడువిడిచిరోజు నీరు వస్తాయని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవ్‌తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల సుంకేసుల రిజర్వాయర్‌లో నీరు అడుగండిపోయాయని, 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాజుల దీన్నే ప్రాజెక్టునుండి కెసి కెనాల్ ద్వారా నీటిని సరఫరా చేసి నగర ప్రజలకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బిఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్ సేవలు కాపర్ నుండి ఫైబర్లోకి

త్వరలో 4జి సేవలు-ఎఫ్‌టిటిహెచ్ లో అద్భుతమైన ప్లాన్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) కాపర్ ద్వారా అందిస్తున్న ల్యాండ్ లైన్ వాయిస్ , ఇంటర్నెట్ సేవలను పూర్తిగా ఫైబర్లోకి మార్చడం ద్వారా అత్యంత నమ్మకమైన, నాణ్యమైన వాయిస్ ,అత్యధిక స్పీడు, (300 ఎంబిపిఎస్) వరకు ఇంటర్నెట్ అందించే ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుందని బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి. రమేష్ తెలిపారు. ప్రకాష్‌నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ భవన్‌లో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతికంగా వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బిఎస్ఎన్ఎల్ సంస్థ కాపర్ నుండి ఫైబర్‌కు సంపూర్ణంగా మార్చడానికి ల్యాండ్‌లైన్ నంబర్ మార్చకుండా, ఎటువంటి ఇన్‌స్టాలేషన్ చార్జీలు లేకుండా, సెక్యూరిటీ డిపాజిట్ లేకుండా, ఫైబర్ మోడెం చార్జీలు కస్టమర్లపై భారం పడకుండా, మా భాగస్వాములైన టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ ద్వారా గృహాలు , వ్యాపార సంస్థలు , ప్రభుత్వ కార్యాలయాలకు అన్నింటికీ కాపర్ నుండి ఎఫ్‌టిటిహెచ్ లోకి త్వరితగతిన మారుస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కాపర్ ద్వారా నడుస్తున్న రూ.199 లోపు ఉన్న ల్యాండ్ లైన్ వాయిస్ , ఇంటర్నెట్ సేవలు ఫైబర్లోకి మార్చుకొని కేవలం రూ. 199 కే లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తో పాటు 1 జిబి డేటాను 10 ఎంబిపిఎస్ స్పీడుతో పొందవచ్చని తెలిపారు. కాపర్‌లో రూ.199 పైన ప్లాన్లు ఉన్నవారు రూరల్ అయితే రూ.249, అర్బన్ అయితే రూ.299 ప్లాన్లతో ఎఫ్‌టిటి హెచ్ సర్వీస్‌లను అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ , 10 ఎంబిపిఎస్ స్పీడుతో 10 జిబి డేటా (రూరల్) , 20 జిబి డేటా(అర్బన్) ఫైబర్ ఇంటర్నెట్ సర్వీసులను పొందవచ్చన్నారు. కాపర్ ద్వారా సర్వీసు పొందుతున్న వినియోగదారులందరూ ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఫైబర్లోకి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఎస్ఎన్ఎల్‌లో అద్భుతమైన ఎఫ్‌టిటిహహచ్ ఫైబర్ సరికొత్త ప్లాన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫైబర్ నెట్ యూజర్ల కోసం 18004444 వాట్సాప్ చాట్ బాట్, బిఎస్ఎన్ఎల్ సంస్థ వాట్సాప్ చాట్ బాట్ సేవలను ప్రారంభించిందన్నారు. 18004444 నెంబర్ కు వాట్సాప్‌లో 'హాయ్' అని పంపించి ఫైబర్ సేవలను పొందవచ్చని తెలిపారు. ఎఫ్‌టిటిహెచ్ , మొబైల్ సేవలకు సరికొత్త సెల్ఫ్ కేర్ యాప్ వస్తుందన్నారు.



మాట్లాడుతున్న కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి. రమేష్

త్వరలో 4జి సర్వీసులు : కర్నూలు బిజినెస్ ఏరియాలో దశలవారీగా 4జి సేవలను అందిస్తామని జనరల్ మేనేజర్ జి.రమేష్ తెలిపారు. మొదటి విడతలో కర్నూలు నగరంలో 30 , నంద్యాల టౌన్‌లో 13 టవర్లను 4జిలోకి అతి త్వరలో మారుస్తామని, మొత్తం 376 4జి సెల్ టవర్లను కర్నూలు , నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినియోగదారులు అందరూ 4జి సిమ్‌లోకి అప్ గ్రేడ్ చేసుకొని ఇకెవైసి చేసుకోవాలన్నారు. వినియోగదారులు తమ దగ్గరలోని బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో లేదా ఫ్రాంఛైజీని సందర్శించి ఇకెవైసి పూర్తి చేసుకోవాలని సూచించారు.

రూ.33 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్

- మున్సిపల్ ఎస్ఇ శ్రీనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

రూ.33 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని, సకాలంలో పనులు పూర్తి చేయాలని మున్సిపల్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్ మైదానంలో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పునాది మట్టం గట్టి నేల వచ్చే వరకు తవ్వాలని తెలిపారు. పునాది గట్టిగా ఉన్నప్పుడే నిర్మాణం ఎక్కువ కాలం నిలుస్తుందని సూచించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో సుమారు 180 గదుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 77, ఫస్ట్ ఫ్లోర్‌లో 77, సెకండ్ ఫ్లోర్‌లో 26 చొప్పున దుకాణాలు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్‌కు రెండు టాయిలెట్ల చొప్పున నిర్మిస్తూనే లిఫ్ట్ సౌకర్యం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఫ్లోర్‌కు 5 ఎగ్జిట్ ఎంట్రీస్ ఉండేలా రూపకల్పన చేశామన్నారు. అగ్రిమెంట్ కాలం ముగిసేలోపు దుకాణాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటచలపతి రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ రాజశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ రాజు నాయక్, అసిస్టెంట్ ఇంజినీర్ కృపాకర్ ఉన్నారు.


నిర్మాణాన్ని పరిశీలిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

'బార్' ఎన్నికల్లో సుందర్ సింగ్ విజయం

ప్రజాశక్తి - ఆదోని



ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి బుధవారం జరిగిన ఎన్నికల్లో సుందర్ సింగ్ ప్యానెల్ విజయం సాధించింది. 236 మంది న్యాయవాదులు ఓటుహక్కును వినియోగించుకోగా సుందర్ సింగ్‌కు 141 ఓట్లు, అనితా బాయికి 95 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులు జనార్ధన్‌కు 159 ఓట్లు రాగా తాయన్నకు 77 ఓట్లు వచ్చాయి. కార్యదర్శిగా సురేంద్ర కుమార్‌కు 144 ఓట్లు రాగా లోకేష్ కుమార్‌కు 92 ఓట్లు వచ్చాయి. కోశాధికారిగా బరిలో ఉన్న లతీఫ్ అహ్మద్‌కు 151 ఓట్లు రాగా అబ్దుల్ అన్సారికి 81 ఓట్లు వచ్చాయని న్యాయవాదులు, ఎన్నికల అధికారులు శ్రీరాములు, రామలింగ తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటింగ్ జరిగింది. అనంతరం కౌంటింగ్ సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రజాగళం పర్యటన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి నాగరాజు బుధవారం పరిశీలించారు. ఈనెల 31న ఎమ్మిగనూరులో చంద్రబాబు పర్యటన ఖరారయింది. టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజుతో కలిసి వెంకటాపురం హెలిప్యాడ్ గ్రౌండ్ నుంచి తేరుబజార్ వరకు రూట్ మ్యాప్‌ను పరిశీలించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీవీ, ఎంపీ అభ్యర్థి నాగరాజు

కోవర్టు అనడం సబబు కాదు

- తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డిని బాలనాగిరెడ్డి కోవర్టు అని తిక్కారెడ్డి విమర్శించడం సబబు కాదని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి తెలిపారు. బుధవారం పెద్దకడబూరులోని ఎన్ఆర్ కెఆర్ ఫామ్ హౌస్‌లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంత రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడారు. టికెట్ దక్కలేదనే దురుద్దేశంతో తిక్కారెడ్డి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ టిడిపి అభ్యర్థి గెలుపునకు కలిసి రావాలని కోరారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని చెప్పడం వల్ల ఎవరు బాలనాగిరెడ్డి కోవర్టులో ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. టిడిపి మహిళా నాయకులు నరవ శశిరేఖ, ముంతాజ్ బేగం, నాయకులు బసలదొడ్డి ఈరన్న, మల్లికార్జున, ఏసేపు, హనుమంతురెడ్డి, విజయ కుమార్, అంజయ్య, బాబురావు, కోసిగి నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, మంత్రాలయం నాయకులు రామకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, కౌతాళం నాయకులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

- ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి-ఆదోని

ప్రచారాల కోసం రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు. అభ్యర్థులు ప్రచార నిమిత్తం వినియోగించే బ్యానర్లు, జెండాలు, టోపీలు, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్‌మెంట్స్‌కు సంబంధించిన రేట్ కార్డు కూడా ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత రేటింగ్ కార్డు ప్రకారం అనుమతి తీసుకొని ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న ప్రకారమే అభ్యర్థులు ఖర్చు చేయాలని తెలిపారు. సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే 48 గంటల ముందే అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, తదితర టీములు నియోజకవర్గంలో పర్యవేక్షిస్తుంటాయని తెలిపారు. ఇంటింటి ప్రచార నిమిత్తం 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, ఆహార పదార్థాల ఖర్చులతో సహా లెక్కిస్తారని తెలిపారు.

ప్రచురణ కర్తలు నిబంధనలు పాటించాలి

సాధారణ ఎన్నికల సందర్భంగా పాంప్లెట్, పోస్టర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రచురణకర్తలు ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచించారు. సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో ఆదోని ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ నాయకులు, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాంప్లెట్, పోస్టర్ మీద ప్రింటింగ్ కారణం, ప్రింటర్, పబ్లిషర్ పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రచురణకర్త గుర్తింపునకు సంబంధించి సంతకం చేసిన డిక్లరేషన్‌తోపాటు ఆయన వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తులతో ధ్రువీకరించబడిన డూప్లికేట్ కాపీని ప్రింటర్‌కు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. తహశీల్దార్ హసీనా సుల్తానా, డీఎస్పీ శివ నారాయణస్వామి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర రెడ్డి, ఎంపిడిఒ విజయ్ శేఖర్, మండల సర్వేయర్ రమణ పాల్గొన్నారు.

మంత్రాలయం : అభ్యర్థుల ప్రచారాలకు, పార్టీల సమావేశాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీధర్ మూర్తి తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాలకు, సమావేశాలకు సువిధా యాప్ ద్వారా రెండురోజుల ముందే అనుమతులు పొందాలని సూచించారు. ఎఐఆర్‌ఒలు మురళీ, సురేష్ బాబు, సిఐ ఎరిషావలీ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గురురాజారావు, వైసిపి నుంచి వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వైసిపి నాయకులు లక్ష్మయ్య, టిడిపి నుంచి చిదానంద, నాగేష్, బొజ్జప్ప, రమేష్, బిజెపి నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, బంగారయ్య, సిపిఎం నుంచి మండల కార్యదర్శి హెచ్.జయరాజు, నాయకులు ఆంధ్రయ్య, సిపిఐ నుంచి నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

కచ్చితంగా పోటీలో ఉంటాను

- అధిష్టానం నుంచి శుభవార్త వింటారు - టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి తాను కచ్చితంగా పోటీలో ఉంటానని, అధిష్టానం నుంచి త్వరలో శుభవార్త వింటారని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పన్నగ వెంకటేశప్ప స్వామి అధ్యక్షతన కోసిగి మండలం జుమ్మాలదిన్నె, గౌడుగల్, వందగల్, నేలకోసిగి, కోలమాన్ పేట, దుద్ది, ఆర్లబండ గ్రామాల నాయకులు, కార్యకర్తలుతో భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం పునరాలోచించి తనకు కచ్చితంగా టికెట్ ఇస్తుందని, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, కోసిగి మండల వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, చావిడి వెంకటేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, అశోక్ రెడ్డి, సిద్ధప్ప ధని, రాఘన్న, గవిగట్టు ఈరయ్య, గుండాల ఈరయ్య, తిక్కస్వామి గౌడ్, కోలమాన్ పేట మదిరి వీరారెడ్డి, ఆర్లబండ రామాంజనేయులు, భాను ప్రకాష్, జుమ్మాలదిన్నె రాగయ్య, నేలకోసిగి తిమ్మప్ప, వందగల్ కర్రప్ప, దుద్ది ఈశ్వర్, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు. **కోసిగి** మండలంలోని కామన్‌దొడ్డి గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వారికి గ్రామ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, నాడిగేని వీరారెడ్డి, కప్పయ్య, వడ్డే రామయ్య, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, మదిరి వీరారెడ్డి, చిన్నభూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, పల్లెపాడు చంద్ర, గవిగట్టు ఈరయ్య, గుండాల ఈరయ్య, రాగయ్య, కామన్‌దొడ్డి ఈరన్న, వీరేష్, దొడ్డయ్య, రామన్న గౌడ్, కురువ అయ్యన్న, దుద్ది ఈశ్వర్, మల్లేష్, రమేష్, బెళగల్ లక్ష్మారెడ్డి, సర్పంచి రామయ్య, గుండేష్, రంగారెడ్డి, బసవ లింగప్ప, ఉరుకుందు, ఐరన్‌గల్ శివన్న, రామచంద్ర, ఐటిడిపి టీమ్ సల్మాన్ రాజు, పర్సాని హనుమంతు, ఐరన్ గల్ బసవరాజు, పెద్ద భూంపల్లి హనుమంతు పాల్గొన్నారు.


మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి


కామన్‌దొడ్డిలో ప్రచారం నిర్వహిస్తున్న తిక్కారెడ్డి

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని వెముగోడు గ్రామంలో దిద్దికాటి అర్జునుడు (43) అనే రైతు అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ రామకృష్ణయ్య తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన అర్జునుడు, భార్య పద్మావతికి వ్యవసాయ పనులే జీవనాధారం. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. అర్జునుడుకు 3.14 ఎకరాల పొలం ఉంది. పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. సాగు చేసిన పంటలన్నీ వర్షాభావ పరిస్థితులతో పూర్తిగా దెబ్బతిన్నాయి. సాగు కోసం చేసిన పెట్టుబడులన్నీ అప్పులుగానే మిగిలాయి. దీనికి తోడు కుమార్తె వివాహానికి అప్పులు చేశారు. ఆయనకు రూ.5 లక్షల దాకా అప్పులు ఉన్నట్లు మృతుని భార్య పద్మావతి తెలిపారు. అప్పులు తీర్చే దారిలేక మనస్తాపానికి గురై బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.


ఆత్మహత్య చేసుకున్న అర్జునుడు (ఫైల్)

బలమైన అభ్యర్థికే సీటు ఇవ్వాలి

- జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి ఆదోని


సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప

త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో బలమైన అభ్యర్థికే సీటు ఇవ్వాలని, లేకపోతే తన స్టాండ్ తనకు ఉందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లప్ప తెలిపారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలూ డబ్బే ప్రామాణికంగా సీట్లు కేటాయిస్తున్నాయని, ప్రజాసేవ చేసిన అభ్యర్థులను పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇది చాలా అన్యాయమని, ప్రజల కోసమే తన ప్రయాణమని చెప్పారు. ఆదోని నియోజకవర్గంలో డబ్బులు అవసరం లేదని, ప్రజలకు సేవ చేసే నాయకుడు కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబుతో తాను ప్రత్యేకంగా భేటీ అయ్యానని, తనకు గంటసేపు సమయం ఇచ్చారని చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను తాను వివరించానని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఆదోని అభివృద్ధి చెందలేదని ప్రజలు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అభివృద్ధి చేసే వారికే ఆదోని ప్రజలు ఓటు వేస్తారని వివరించామని తెలిపారు. గత ఎన్నికల్లో తనపై నమ్మకంతో 12 వేల ఓట్లు ప్రజలు వేశారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను, జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు కలిసికట్టుగా ఐదేళ్లుగా పార్టీ కోసం, ప్రజల కోసం పని చేశామని వివారించారు. ఆదోనిలో అధికార పార్టీని ఎదుర్కోవాలంటే బలమైన కూటమి అభ్యర్థి ఉండాలని, పొత్తుల్లో భాగంగా ఆదోని సీటు జనసేనకు రావడం ఖాయమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకులు రాజశేఖర్, పులి రాజు, రేణు వర్మ, వెంకటేష్, చంద్రశేఖర్, తరుణ్ పాల్గొన్నారు.

రైతులకు సాగునీరందించడమే ధ్యేయం

- టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు

దేవనకొండ : జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని టిడిపి ఎంపీ అభ్యర్థి నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన టిడిపి దేవనకొండ కార్యాలయానికి చేరుకున్నారు. టిడిపి మండల నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, గ్రామాల అభివృద్ధి జరగలేదని తెలిపారు. గుండ్లకొండ గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు బడి గింజల రంగన్న, ఉచ్చీరప్ప, మాలిక్ బాష, రామారావు నాయుడు, మల్లయ్య, కప్పట్రాళ్ల మల్లికార్జున, రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

అల్వాలలో డెంగీ కేసు నమోదు

గోనెగండ్ల : మండలంలోని అల్వాల గ్రామంలో డెంగీ కేసు నమోదయినట్లు మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. గ్రామానికి చెందిన బాలుడు డెంగీ జ్వరానికి గురయ్యాడని తెలిపారు. బుధవారం వైద్య సిబ్బందితో గ్రామానికి చేరుకుని బాలుని ఇంటి చుట్టూ రసాయనిక మందులు పిచికారి చేయించామన్నారు. ఇంటి పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకొని ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉంచుకుంటే కలిగే దుష్పరిణామాలను, దోమకాటుకు గురై రోగాలబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించామని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్లు సుధాకర్, రవి పాల్గొన్నారు.

'మేమంతా సిద్ధం'ను విజయవంతం చేద్దాం

- ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి

ప్రజాశక్తి - నందవరం



ఈనెల 29న ఎమ్మిగనూరు వైడబ్ల్యుసి గ్రౌండ్‌లో జరిగే 'మేమంతా సిద్ధం' బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు ప్రజలపై నమ్మకంతో బుట్టా రేణుకను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని, ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హుండీ లెక్కింపు పూర్తి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో చేపట్టిన హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం చేరుకున్న భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసిన ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. మార్చిలో హుండీ ఆదాయాన్ని లెక్కించగా నగదు రూపంలో రూ.2,30,26,480, బంగారం 81 గ్రాములు, వెండి 848 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టులో
Appeal Suit No. 6/2023

దాసరి సుధాకర్ వగైరా. ...అప్పీలెంట్లు/3rd Partys
ఎదురి
చాకలి హైమావతి వగేరా. ...రెస్పాండెంట్లు

5వ రెస్పాండెంట్ కు అప్పీలు నోటీసు

5) చాకలి సుంకన్న తండ్రి వెంకటస్వామి,
పాలకుర్తి గ్రామము, కోడుమూరు మండల,
కర్నూలు జిల్లా (3వ ప్రతివాది)

పై నెంబరు అప్పీలులో అప్పిలెంట్లు కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఓ.ఎస్ నెంబర్ 368/2011, తేదీ:27/05/2020 తీర్పు పైన అప్పీల్ చేసినారు. ఇందులో 5వ రెస్పాండెంట్ అయిన నీకు అక్షేపణ ఉన్నా 06/05/2024 తేదీన పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుసుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

వాయిదా తేదీ: 06/05/2024

జి.చలపతిరావు,
ఎం.జాఫర్ హుస్సేన్ బేగ్,
ఏ.అనిల్ కుమార్,
అప్పీలెంట్లు పరం అడ్వకేట్లు,
కర్నూలు

మహారాజశ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.ఎస్.నం.105/2023

ఎం.రుద్రప్రసాద్ నాయుడు. ...వాది
ఎదురి
ఎం.మహమ్మద్ రఫీ తండ్రి
ఎం.హుస్సేన్ సాహెబ్, వ్యాపారం,
ఇంటి నం.45-24ɛ46-1ఇ,
అజాముద్దీన్ నగర్, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ.4,29,438/-లు, ఇందుపై వడ్డీ కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 16/04/2024వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా తేది : 16/04/2024

హెచ్.కె.జలంధర్ రావు,
జి.గోపాలకృష్ణ,
డి.మహమ్మద్ రఫీ,
పి.సత్యనారాయణ రెడ్డి,
వాదిపరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.44/2022

ఐ.మహేశ్వరరెడ్డి ... అర్జీదారు
-వర్సెస్-
జి.వెంకటరామేశ్వరరెడ్డి మరియు 25 మంది ఇతరులు ... రెస్పాండెంట్లు

11 వ.రెస్పాండెంటుకు నోటీసు

(ఆర్.11) కె.దేవేంద్ర తండ్రి తెలియదు,
వయస్సు 49 సం.రాలు.వ్యాపారము,
ఇంటి.నెం.74-33,మెయిన్‌రోడ్డు,
నన్నూరు రోడ్డు, కర్నూలు సిటి.

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేశారు. ఇందుపైన 11, రెస్పాండెంటుకు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున కోర్టువారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 7-5-2024వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 7-5-2024

యనమల శ్రీనివాసులు,
అర్జీదారు తరుపు న్యాయవాది,
కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE :: KURNOOL AT ADONI.
I.A. No. 216/2023 in A.S. No. 54/2023.

Between:
M. Mallikarjuna & another. ...Petitioners.
AND
C. Anjum & 11 others. ...Respondents.

NOTICE TO RESPONDENTS R-1 TO R-6.

To
R-1. C. Anjum, W/o Abdul Wahab, aged 53 years, R/o H. No. 19/254/2, Fareed Sab Street, ADONI
R-2. M. Samir Ifroz, W/o Raja Sahib, Major, H.No. 21/40, S.K.D. Colony, ADONI
R-3. M. Barkathulla Khan, S/o Late Mariani Nawaz Begum, aged 47 years, H.No. 17/252, Hasan Baig Street, YEMMIGANUR.
R-4. Zabeen, S/o P. Abdul Karim, aged 35 years, H.No. 6-4-207, Maruthi Nagar, ANANTAPUR, Now residing at ADONI
R-5. P. Shabana Karim, W/o P. Abdul Karim, aged 33 years, R/o H. No. 19/250, Fareed Sab Street, ADONI
R-6. Salma Sulthana, D/o Mariam Nawaz Begum, Major, R/o H.No. 17/252, Hasan Baig Street, YEMMIGANUR.

Whereas the above named Petitioners have filed the above I.A. against the Respondents to grant Ad-Interim Injunction, restraining them, their men, servants etc., from interfering with the peaceful possession and enjoyment of the Petition Schedule land by the Petitioners.

The above case is posted for your appearance on 02-04-2024. Therefore, You are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 02-04-2024 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.

By order of the Court.
J.V ENKATESULU,
ADVOCATE FOR THE PETITIONER,
ADONI.

IN THE COURT OF THE HON'BLE II ADOL DISTRICT JUDGE KURNOOL AT ADONI.
A.S. No. 54/2023.

Between:
M. Mallikarjuna & another. ...Appellants
AND
C. Anjum & 11 others. ...Respondents
To

NOTICE TO RESPONDENTS R-1 TO R-6

R-1. C. Anjum, W/o Abdul Wahab, aged 53 years, R/oH. No. 19/254/2, Fareed Sab Street, ADONI
R-2. M. Samir Ifroz, W/o Raja Sahib, Major, H.No. 21/40, S.K.D. Colony, ADONI
R-3. M. Barkathulla Khan, S/o Late Mariam Nawaz Begum, aged 47 years, H.No. 17/252, Hasan Baig Street, YEMMIGANUR
R-4. Zabeen, S/o P. Abdul Karim, aged 35 years, H.No. 6-4-207, Maruthi Nagar, ANANTAPUR, Now residing at ADONI
R-5. P. Shabana Karim, W/o P. Abdul Karim, aged 33 years, R/o H. No. 19/250, Fareed Sab Street, ADONI
R-6. Salma Sulthana, D/o Mariam Nawaz Begum, Major, R/o H.No. 17/252, Hasan Baig Street, YEMMIGANUR,

Whereas the above named Appellants have filed the above Appeal against the Respondents to set aside the Decree and Judgment passed in O.S. No.124/2010, Dt. 11-07-2023 on the file of the Hon'ble Senior Civil Judge Court, Adoni.

The above case is posted for your appearance on 02-04-2024. Therefore, You are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 02-04-2024 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.

By order of the Court.
J.V ENKATESULU,
ADVOCATE FOR THE PETITIONER,
ADONI.

మహారాజ శ్రీ కర్నూలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.90/2022

గొల్లా.సుంకన్న అలియాస్ బట్టు సుంకన్న
మరియు 4 ఇతరులు ... వాదులు
-ఎదురి-
సతీష్‌బాబు సుబ్బరాయుడు అలియస్ సతీష్‌బాబు
మరియు ఇద్దరు ఇతరులు ... ప్రతివాదులు

మూడవ ప్రతివాదికి దావా సమన్లు

పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాదులపై దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా వాదుల హక్కుకు భంగం కలిగించకుండా తాత్కలిక ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖాలు చేసినారు. ఇందులో మూడవ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-4-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

__షెడ్యూలు :__

కర్నూలు జిల్లా ఓర్వకల్లు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ఓర్వకల్లు మండలం నన్నూలు గ్రామంలోని ఆస్తి వివరం.
సర్వే.నెం.122.మొత్తం ఎకరాలు.6.00.

__సరిహద్దులు :__

తూర్పు : బి.రమణరెడ్డి మరియు పిన్నపురం అంకన్న భూమి
పడమర : రస్తా మరియు నాగేశ్వరస్వామి దేవాలయం ఇనాం భూమి
ఉత్తరం : చనకాపల్లి రాజు,కురువ క్రిష్ణ,కురువ మద్దయ్య మరియు బోయ లక్ష్మినారాయణ భూమి
దక్షిణం : సింహని పాపన్న మరియు రంగం నాగలక్ష్మమ్మ భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 11-4-2024

యనమల శ్రీనివాసులు,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.714/2022 ఇన్ ఓ.యస్.నెం.90/2022

గొల్లా.సుంకన్న అలియాస్ బట్టు సుంకన్న
మరియు 4 ఇతరులు ... వాదులు/అర్జీదారులు
-ఎదురి-
సతీష్‌బాబు సుబ్బరాయుడు అలియస్ సతీష్‌బాబు
మరియు ఇద్దరు ఇతరులు ... ప్రతివాదులు/రెస్పాండెంట్లు

3వ.రెస్పాండెంటుకు (మూడవ ప్రతివాదికి) నోటీసులు

పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాదులు / రెస్పాండెంట్లు కాని వీరి మనుష్యులుగాని దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా ఉండులాగున తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వుకోరి అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ. రెస్పాండెంటు అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-4-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

__షెడ్యూలు :__

కర్నూలు జిల్లా ఓర్వకల్లు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ఓర్వకల్లు మండలం నన్నూలు గ్రామంలోని ఆస్తి వివరం.
సర్వే.నెం.122.మొత్తం ఎకరాలు.6.00.

__సరిహద్దులు :__

తూర్పు : బి.రమణరెడ్డి మరియు పిన్నపురం అంకన్న భూమి
పడమర : రస్తా మరియు నాగేశ్వరస్వామి దేవాలయం ఇనాం భూమి
ఉత్తరం : చనకాపల్లి రాజు,కురువ క్రిష్ణ, కురువ మద్దయ్య మరియు బోయ లక్ష్మినారాయణ భూమి
దక్షిణం : సింహని పాపన్న మరియు రంగం నాగలక్ష్మమ్మ భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 11-4-2024

యనమల శ్రీనివాసులు,
అర్జీదారుల పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.ఎస్. నెం. 80/2022

ఉప్పరి మల్దకల్ వగైరా. ...వాదులు
ఎదురి
మల్లారెడ్డి గారి మాణిక్యం రెడ్డి వగైరా. ...ప్రతివాదులు

2,3 ప్రతివాదులకు దావా సమన్లు

2) ఎం.శ్రీనివాసరెడ్డి తండ్రి ఎం.మాణిక్యం రెడ్డి
3) శ్రీమతి భారతి తండ్రి ఎం.మాణిక్యం రెడ్డి
ఇద్దరు R/o ఇంటి నం. 1-6, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, వర్కూరు గ్రామము, కోడుమూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్ట్రేషన్ దస్తావేజు వ్రాయించి రిజిస్టర్ చేయమని అట్లు రిజిస్టర్ చేసి ఇవ్వని యడల కోర్టువారు రిజిస్టర్ చేయించి ఇవ్వాలాగున మరియు అట్లు లేనియడల దావా మొత్తము రూ.21,60,000/-లు పైన అగ్రిమెంట్ తేదీ నుండి అనగా 16/05/2017 నుండి 18% ప్రకారం వడ్డీతో చెల్లించులాగున మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినారు. ఇందులో 2,3 ప్రతివాదులైన మీకు అక్షేపణ ఉన్న 11/04/2024 తేదీన పగలు 10:30గం॥లకు పైకోర్టులో హాజరై తెలుపవలెను లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

షెడ్యూలు :- కర్నూలు జిల్లా, కోడుమూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వర్కూరు గ్రామం లోని ఆస్తి వివరము సర్వే నెంబర్ 242/1, సర్వేనెంబర్ 243/1, విస్తీర్ణం యక 1-80 సెంట్లు
తూర్పు : సూర్యనారాయణ రెడ్డి భూమి.
పడమర : గోవర్ధన్ రెడ్డి వగైరా భూమి.
ఉత్తరం : శివరామయ్య భూమి.
దక్షిణం : టి.పద్మావతమ్మ మరియు నాగేశ్వరరెడ్డి భూమి.
గంజల్ల చేను.

కోర్టు వారి ఉత్తర్వ మేరకు

వాయిదా తేది : 11/04/2024

జె.లక్ష్మీ నారాయణ,
వాదుల పరం అడ్వకేట్, కర్నూలు.

PUBLICATION IN PRAJA SHAKTHI KURNOOL EDITION.
BEFORE THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL: ANDHRA PRADESH
I.A.No.253/2023 in O.S. No. 38 of 2008.

1.K. Jaya Harsha S/o. Mahesh Kumar, aged 30 years, Hindu, employee, Native of Kurnool but now ordinarily resides at Chennai.
2. K.Mahesh Kumar, S/o.late K. Thukkoji Rao, aged 60 years, Hindu, Retired employee
3.Smt K. Geetha W/o K.Mahesh Kumar, Aged about 56 years, Hindu, House wife,
R2 & R3 are R/o D.No.45-142-47-6-5, Road No. II, Ramalingeswara Nagar, Kurnool city.
...Petitioners/Plaintiffs.

Vs

1.K. Shiva Prakash Rao @ Prakash Rao, S/o. Bhairoji Rao, aged about 50 years,
2.K.Gaurav, S/o.Shiva Prakash Rao, aged 20 years.
3.K. Muralidhar Rao, S/o. Bhairoji Rao, aged 74 years, R-1 to R-3 are Hindus, Traders, Reside at D.No.4-7-81, Zaheerabad, Raichur, Karnataka.
4.K. Bhaskara Rao, S/o. Bhairoji Rao, aged 71 years,
5.K.Sanjay Rao, S/o. Bhaskara Rao, aged 40 years, Both R-4 and R-5 are Hindus, Traders, Reside at D.No.48, Navipet, Pune, Maharashtra.
6.K.Chandrakantha Rao, S/o. Bhairoji Rao, aged 66 years,
7.K.Chandra Sekhar Rao, S/o.Chandra Kantha Rao, aged 30 years, Both R-6 and R-7 are Hindus, Residing at H.No.49, Ambedkar B-Cross Roads, Bangalore.
8.K. Vamana Rao, S/o. Bhairoji Rao, aged 64 years, 9.K. Anil, S/o.K. Vaman Rao, aged 28 years,
10.K.Narender, S/o.K. Vaman Rao, aged 25 years,
R-8 to R-10 are Hindus r/o H.No.66, Mumbra, Hanuman Nagar, Uttam Nivas, Thane-612, Mumbai.
11.N.Bhavesh Kumar, S/o.N.K. Patil, aged 19 years, Hindu, Trader, D.No. 51/15-A18-10-A1, Upstairs, Baba Brindavan Nagar, Kurnool.
12.N. Naleenkantha Reddy, S/o. Ramalakshmana Reddy, Aged about 29 years, Hindu, Trader, r/o D.No.40/309/1, Bhagya Nagar, Kurnool.
13.Smt. Shanta Bai Shinde, W/o late Achut Rao Shinde, aged 85 years, Hindu, r/o D. No. 67, Vasavi Temple, 3rd Cross, Basavangudi, Bangalore-560 004.
...Respondents/Defendants.

NOTICE TO RESPONDENT No.11

Whereas, the petitioners/plaintiffs filed the above suit against the respondents/defendants seeking for passing of judgment and decree in their favour as against the respondents/defendants directing them to receive the balance of sale consideration and to execute conveyance in respect of the suit schedule property in favour of 1st petitioner/plaintiff and for such other reliefs. Pending the suit petitioners/plaintiffs filed the above application I.A.No.253/2023 U/O.6 R 17 & Sec. 151 of C.P.C for permission to amend the plaint as shown in the said petition schedule. As you the above respondent/defendant No.11 in the said I.A./Suit are avoiding service of notices, on the request of petitioners/plaintiffs the Hon'ble Court permitted to take out substituted service of notices by way of this publication.

Hence, you respondent No. 11 are hereby put on notice that the above. I.A.No. 253/2023 stands posted to 22-4-2024 at 10.30 A.M. before the above Hon'ble Court, for your appearance either personally or through Advocate and file your counter. On your failure to so appear and file counter, the Hon'ble Court would decide the matter exparte.

(BY ORDER OF THE COURT)

M/s.G.Maloji Rao,
G.Chalapathi Rao,
Advocates for Petitioners/Plaintiffs,
Kurnool, (A.P.)
Cell : 9848543439, 9866627781.